పత్రికాప్రకటన కాకినాడ, 1.9.2018

డెంగ్యూ వ్యాధి పట్ల జిల్లా అంతా అప్రమత్తం

కాకినాడ, రాజమహేంద్రవరం నగరాల్లో వార్డు స్థాయిలో మెడికల్ క్యాంపులు

ఆదివారం, సోమవారంలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్

అత్యవసర సమావేశంలో జిల్లా కలక్టరు కార్తికేయ మిశ్రా.

డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల పట్ల జిల్లా అంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలక్టరు కార్తికేయ మిశ్రా ఆదేశించారు. శనివారం సాయంత్రం కాకినాడ కలక్టరు క్యాంపు కార్యాలయం నుండి వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్ కమీషనర్లు, ఆర్డీఓలు, పంచాయితీరాజ్ అధికారులతో అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టరు మాట్లాడుతూ జిల్లాలో మలేరియా కేసులు తగ్గుముఖం పడుతున్నప్పటికి కాకినాడ, రాజమహేంద్రవరం నగరాల్లో డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయని ఈ వ్యాధిని అరికట్టడానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ మేరకు రాజమహేంద్రవరం, కాకినాడ నగరాల్లో వార్డు స్థాయిలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కలక్టరు ఆదేశించారు. అదే విధంగా డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల్లో ఆదివారం, సోమవారం పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని కూడా కలక్టరు ఆదేశించారు. ఈ వ్యాధులు పట్ల ప్రజలను అప్రమత్తం చేయడాన్కి అవగాహన కల్పించడాన్కి విస్తృత ప్రచారం చేయాలని కలక్టరు సూచించారు. అదే విధంగా జిల్లాలోని వివిధ మండలాల్లో కూడా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, అంటువ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలక్టరు సూచించారు. డెంగ్యూ, మలేరియా వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడాన్కి ప్రచార మాధ్యమాలు సహకారం తీసుకోవాలని కలక్టరు కార్తికేయ మిశ్రా సూచించారు. వైద్య ఆరోగ్య శాఖాధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమీషనర్లు సమన్వయంతో పనిచేసి వ్యాధులు నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. కాకినాడ, రాజమండ్రి, అమలాపురం, తుని వంటి వెట్ఏరియాలో పారిశుద్ధ్య డ్రైవ్ ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాలను పరిశుభ్ర పర్చాలని కలక్టరు సూచించారు. పెద్దాపురం ఆర్డీఓ, మున్సిపల్ కమీషనరు కలిసి ఆది, సోమవారాల్లో తునిలో పారిశుద్ధ్యంకు మెరుగైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ నెల 2,3,4 తేదీల్లో మున్సిపల్ కమీషనర్లు, ఆర్డీఓలు, వైద్యాధికారులు, ఏరియా ఆసుపత్రులు, పిహెచ్సీలు సందర్శించి పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా పరిషత్ సిఇఓ డివిజనల్ పంచాయితీ అధికారులు ఎక్కడ డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నయో అక్కడ పారిశుద్ధ్యం మెరుగు పర్చడాన్కి చర్యలు చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖాధికారి టియస్ఆర్ మూర్తి, డిపిఎమ్ఓ కేశవప్రసాద్, డిఐఓ డా.మల్లిక్, పిఓడిటిటి డా.కె.సత్యనారాయణ, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమీషనర్ సత్యవాణి, మున్సిపల్ వైద్యాధికారి డా.అనంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖ చే జారీ)